వాస్తవం
డెయిలీ.కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
బుధవారం 26.08.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)

రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులకే ఆయన మీద విశ్వాసం లేదన్న దాంట్లో ఎంతో కొంత నిజం ఉంది. అసలు రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రతినిధిగా మెజార్టీ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు గుర్తించడం లేదన్నది ముమ్మాటికీ వాస్తవం. ఇందుకు బాధ్యుడు రేవంత్ రెడ్డి మాత్రమే.ఈ విష యం దాచి తప్పంతా సీనియర్ కాంగ్రెస్ నేతలు, పార్టీ అధిష్టానందే అని జనాలు నమ్మాల నే రీతిలో ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ ఈవారం కొత్తపలుకు పలికారు. రాయలసీమకు చెందిన దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వాన్ని తెలంగాణ ప్రాంత నేతలు కిమ్మన కుండా అంగీకరించారని,అదే తెలంగాణ ప్రాం తం వాడైన రేవంత్ నాయకత్వాన్ని తెలంగాణ నేతలే ఆమోదించలేకపోతున్నారని వేమూరి తన ఆవేదనను వ్యక్తం చేశారు.దీనికి కారణం కాంగ్రెస్ నేతలదే తప్పు,తమకన్నా జూనియర్ అయిన రేవంత్ నాయకత్వాన్ని అంగీకరించ డంలో సీనియర్ నేతలకు అహం అడ్డువస్తోందని వేమూరి రాసుకొచ్చారు.

# రేవంత్‌కు ప్రత్యామ్నాయం ఎక్కడ?



- ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ కొత్తపలుకులో నిజమెంత?
- వేమూరి గాలి ఊదితే రేవంత్ బలం పెరిగేనా?



కె.ఆర్ ఉన్నమాట

వైఎస్ రాజశేఖర్ రెడ్డితో రేవంత్‌కి పోలికా?
కోట్లాది జనం గుండెల్లో నిలిచిన మహానేత వైఎస్
సాటి మంత్రుల విశ్వాసం పొందలేని అవివేక రాజకీయంలో రేవంత్
రేవంత్ తేలిపోవడానికి భజన మీడియాలే కారణం
స్వీయ తప్పిదాలతోనే రేవంత్‌పై అసమ్మతి
కొండా సురేఖను గెంటివేస్తే కాంగ్రెస్‌కే డ్యామేజ్
రేవంత్‌కు కాంగ్రెస్‌లో ప్రత్యామ్నాయం లేదని వేమూరి అబద్ధపు రాతలు
రేవంత్‌కన్నా పరిపాలనా సామర్థ్యం ఉన్న మంత్రులు అధికమే
బలమైన నాయకత్వం అంటే పెద్దగా అరవడాలు,అదుపులేని విమర్శలు చేయడాలు, ఎన్నికల సమయంలో డబ్బులు సమకూర్చడాలా?
ప్రశ్నించినోళ్ళని పార్టీ నుంచి గెంటివేయాలంటున్న రాధాకృష్ణ సలహాలు
వేమూరి సలహాలతో రేవంత్ ఆగమే

7లో..

రేవంత్‌కు ప్రత్యామ్నాయం లేదని వేమూరి చెప్పడం పూర్తిగా అవాస్తవమే.రేవంత్‌కన్నా అనుభవం, పాలనాసామర్థ్యం అధికంగా ఉన్నవారు కాంగ్రెస్‌లో కొదవ లేదు.నోరు పారేసుకుంటే గొప్ప నాయకులనుకుంటే అంతకన్నా అవివేకం లేదు.రేవంత్ క్యాబినెట్‌లో ఉన్న సీనియర్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వంటివారే కాకుండా పార్టీలో అనేకమంది సీనియర్‌లకు పాలనా సామర్థ్యం ఎక్కువగానే ఉన్నాయి. విజ్ఞానంతోపాటు,భాషల మీద పట్టు, జనంతో బాగా మమేకమయ్యే వ్యక్తిత్వం మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబులో పుష్కలంగా ఉన్నాయి. ఇలాంటివారు వేమూరి రాధాకృష్ణకు కన్పించకపోవడం విచిత్రం.



రేవంత్ లేకుంటే కాంగ్రెస్ లేదు. ..రేవంతే దిక్కు అనే భావన ఓ వర్గం మీడి యా జనంలోకి బలంగా ఓ పథకం ప్రకారం తీసుకుపోయింది.ఇందుకోసం కోట్లాది రూపాయలను వెదజల్లడం వాస్తవమే. కాంగ్రెస్‌లో అనేక మంది సీనియర్లను కాదని రేవంత్‌కే ముఖ్యమంత్రి పీఠం దక్కేలా ఓ సామాజిక వర్గం చేయని ప్రయత్నం లేదు. హైదరాబాద్‌లో తమ ఆస్తులను కాపాడే రక్షకు డిగా తాము నిత్యం మోసే ఓ నాయకుడికి నమ్మకమైన శిష్యుడిగా రేవంత్‌ని ఇప్పటికీ భుజనా మోస్తున్నవారికి రేవంత్ బలమైన వ్యక్తే కావచ్చు.ఆయనకు ప్రత్యామ్నాయం లేదనే చెప్పుకోవచ్చు.కానీ వాస్తవం వేరు.కాంగ్రెస్‌లో రేవంత్ కన్నా బలమైన సమర్థవంతమైన నేతలకు కొదవ లేదు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాం తాలను పూర్తిగా నరన రాన జీర్ణించుకున్న నాయకులు అనేకమంది ఉన్నారు.ఈ విషయం వేమూరి రాధాకృష్ణ గుర్తెరగ పోవడం విచిత్రం .ఇక వేమూరి మరో అంశాన్ని వేమూరి ప్రస్తా వించారు.తెలంగాణలో రేవంత్ నాయకత్వాన్ని బలహీనపర్చడానికి ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ జట్టుకట్టారని, కొండా సురేఖ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు జగన్‌కి అత్యంత సన్నిహితులని ఇప్పుడు వారు చేస్తున్న ఆరోపణల వెనక జగన్ ఉండి ఉండొచ్చనే అనుమానాన్ని వేమూరి వ్యక్తం చేయడం ఆయన కలం పూర్తిగా నడిబజార్లో నగ్నంగా నాట్యం చేయడం వంటిదే.

# కాంగ్రెస్‌కు రేవంతే దిక్కా?

- రేవంత్ లేకపోతే హస్తం ఖతమేనా?
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన క్రెడిట్ అంతా రేవంత్‌దేనా?
- వేమూరి ఇదేం రాతలు
- రాధాకృష్ణకి రేవంత్ మీద ప్రేమనా?
- కాంగ్రెస్ పార్టీ మీద అభిమానమా?
- కాంగ్రెస్ గెలుపులో ఏది నిజం?



# వన మహోత్సవాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**వాస్తవం : వర్ధన్నపేట**

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు చెట్ల పెంపకంతో పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని సారంగపాణి అన్నారు. వన మహోత్సవాన్ని కేవలం ఒకరోజు కార్యక్రమంగా పరిమితం చేయకుండా, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు చేపడతామని తెలిపారు. వన మహోత్సవంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు. చెట్లు పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు వర్షపాతం, నేల సంరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, ఇన్‌చార్జి కమిషనర్ కమ్మం కృష్ణ, వార్డు కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న, నాయకులు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, నేతావత్ రాజేందర్, ఎం.డి. అప్సర్, తిరుపెల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తిగుల్ పాఠశాలలో నీటిశుద్ధి కేంద్రం ప్రారంభం

**- కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్ రెడ్డి**

**- విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణి**

**వాస్తవం : జగదేవపూర్**



ఐదు రాష్ట్రాల్లో ఐదు వందల వరకు నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశామని కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తిగుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ఆధ్వర్యంలో నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి స్థానిక సర్పంచ్ రజిత పరశురామ్ తో కలిసి ప్రారంభించారు. అలాగే విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదు రాష్ట్రాల్లో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా ఎక్కువగా నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. సిద్దిపేట జిల్లాలో తిగుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటిసారిగా నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. పాఠశాలలో 260 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ అందించినట్లు చెప్పారు. పాఠశాలలతో పాటు గ్రామాల్లో కూడా నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జగదేవపూర్ మండలంలోని మరిన్ని గ్రామాల్లో పాఠశాలలో నిర్సిద్ధి కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. సుమారు ఐదు కుటుంబాలు ఉన్న గ్రామాల్లో సంస్థ ఆధ్వర్యంలో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కలుషితం లేని తాగునీటిని అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మూడు నుండి ఐదు లీటర్ల తాగునీటిని తీసుకోవాలని కోరారు. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనసూయ మాట్లాడుతూ నీటిశుద్ధి కేంద్రాన్ని మా పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు పట్ల ప్రత్యేకంగా సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ రావు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సూర్యప్రకాశ్, టెక్నీషియన్ పవన్, సర్పంచ్ రజిత పరుశురాం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, వార్డు సభ్యులు మల్లేశం, అశోక్, రాధా సత్తయ్య,నాయకులు దయానంద్ రెడ్డి, ఉపాధ్యాయులు అనిల్, సత్తయ్య, చంద్రశేఖర్, నాగరాజు, హర్షవర్ధన్ సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**వాస్తవం : భూపాలపల్లి**



తెలంగాణను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడంతో పాటు, 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడంలో పర్యాటక రంగాన్ని కీలక భాగస్వామిగా నిలపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. మంగళవారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో పర్యాటక ప్రాంతాల గుర్తింపు, విజన్ 2047 కార్యాచరణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు, ఏడాది పొడవునా పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించాలని సీఎస్ సూచించారు. హోమ్‌స్టేలు, డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ సంస్థల ద్వారా స్థానికులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి, ఆదాయ అవకాశాలు పెంచనున్నట్లు తెలిపారు. ఏఐ ఆధారిత సేవలు, తెలంగాణ పాస్ డిజిటల్ వాలెట్, రియల్‌టైమ్ డేటా డ్యాష్‌బోర్డుల ద్వారా ఆధునిక సాంకేతిక సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలోని పాండవులగుట్ట, ఘన్‌పూర్ గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ (కోటగుళ్లు), కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం తదితర ప్రాంతాలను వారాంతపు పర్యాటక గమ్యస్థానాలుగా అభివృద్ధి చేసే అవకాశాలను గుర్తించినట్లు తెలిపారు. సమీపంలోని రామప్ప, లక్నవరం, వేయి స్తంభాల ఆలయం, మైలారం గుహలు, ఘన్‌పూర్ సరస్సు, నైనపాక, కొడవటంచ, గట్టమ్మ ఆలయాలను అనుసంధానించి సమగ్ర టూరిజం సర్క్యూట్లు అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. పర్యాటకుల భద్రతకు మహిళా మిత్ర నెట్‌వర్క్, అత్యవసర పానిక్ బటన్లు, సీసీటీవీ వంటి సదుపాయాలను విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రజా భాగస్వామ్యం, సాంకేతిక పరిజ్ఞానం, స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను సమన్వయం చేస్తూ తెలంగాణను అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడమే విజన్ 2047 లక్ష్యమని పేర్కొన్నారు. ఐడీఓసీ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పర్యాటక అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు మార్గదర్శకుడు బిపి మండల్ జయంతి

**వాస్తవం : వేములవాడ**

బీసీల సామాజిక, ఆర్థిక పురోగతికి ఎంతో కృషి చేసిన మహనీయుడు బిందేశ్వరీ ప్రసాద్ మండల్ 108 వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బిపిమండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... భారతదేశ పార్లమెంటు సభ్యుడు, సంఘసంస్కర్త, రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు చైర్మెన్ గా బిపి మండల్ వ్యవహరించాడని, మండల్ ఉత్తర బీహార్ లోని సహర్సాలో అత్యంత ధనికులైన యాదవ్ జమీందారీలో జన్మించాడని, సోషిత్ దళ్ అనే పార్టీని వెనుకబడిన, దళిత వర్గాల కోసం స్థాపించి బీహార్‌లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని నెలకొల్పిన మహనీయుడు మండల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డ్ పేద ప్రజల ఆత్మగౌరవ ప్రతీక

**ఆశిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ మల్లేశం**

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొజ్జ మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని అన్నారు. అందులో భాగమే ఈ పేద ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అయిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో గత ప్రభుత్వం రేషన్ కార్డుల విషయంలో నిర్లక్ష్యానికి గురిచేసిన సంగతి గుర్తు చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల మంజూరు తో పాటు సన్న బియ్యాన్ని కూడా పంపిణీ చేసి మరి దేశంలో అన్ని రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందని అన్నారు. ఈ కార్యక్ర మంలో జీపీవో లత, వార్డు సభ్యులు, మహిళలు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వాస్తవం : మాడుగుల**

మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో మరణించిన పల్లేటి చిన్న మల్లయ్య మరణించిన విషయాన్ని పులికంటి శ్రీనివాస్ ద్వారా తెలుసుకున్న బీఆరెస్ కల్వకుర్తి నియోజకవర్గ నాయకుడు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా 3000 రూపాయలు, గోవిందు శ్రీధర్ 2000 రూపాయలు, మొత్తం 5000 రూపాయలు గోవిందు శ్రీధర్ చేతుల మీదుగా పల్లేటి చిన్న మల్లయ్య కుటుంభం సభ్యలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పల్లేటి వెంకటయ్య, శ్రీను, పల్లేటి పెద్ద మల్లయ్య,పల్లేటి నర్సింహ,కృష్ణయ్య,అడవి రాములు,పల్లేటి జంగయ్య, చంద్రయ్య,అవేర్ యాదయ్య,పులికంటి యాదయ్య,శెట్టిపల్లి లాలయ్య పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్



**వాస్తవం :బీర్కూర్**

కిష్టాపూర్ పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానేవ్వ గంగొండ, ఉప సర్పంచ్ కృష్ణ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెట్ల పెంపకం, అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే వనమహోత్సవం ప్రధాన ఉద్దేశమన్నారు. మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెట్లు ఆక్సిజన్‌ను అందించడంతో పాటు కార్బన్‌డైఆక్సైడ్‌ను గ్రహించి పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వర్షపాతం, భూగర్భ జలాల సంరక్షణకు చెట్లు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, వార్డు సభ్యులు గోపాల్, కృష్ణ, శ్రీకాంత్, వార్డు సభ్యురాలు కుమ్మరి భాగ్య ,గంజాయి పుష్పలత నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందిద్దాం

**- ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి**



**వాస్తవం : జగదేవపూర్**

భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందించేలా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కలు నాటారు. తిగుల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వేయి మొక్కలు నాటేలా ప్రణాళిక తయారుచేసి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామాన్ని పచ్చని గ్రామాలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తిగుల్ ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనసూయ మాట్లాడుతూ పాఠశాలలను పచ్చని తోరణాలుగా మార్చే విధంగా మొక్కలు నాటుతున్నామని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, వార్డు సభ్యులు మల్లేశం, అశోక్, రాధ సత్తయ్య, ఉపాధ్యాయులు ఎఫ్ ఏ పార్వతి, దయానంద్ రెడ్డి, పరశురామ్ పాల్గొన్నారు.

# ఎన్గల్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి**

**భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్**

**వాస్తవం : చందుర్తి**



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వం అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దేశ ప్రధాన మంత్రి అయిన నరేంద్ర మోడీ ఫోటో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల ఫోటోతో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నారు. కానీ ఒక దేశ ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ బియ్యం పంపిణీ చేస్తుంటే మాత్రం వాళ్ళ ఫోటో లేకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేయడం అనేది చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ఈ దేశ ప్రధానమంత్రి ఫోటోతో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

# భూసేకరణ,ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించాలి

### యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి
### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం-పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సుమారు రూ.2,800 కోట్ల నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రూ.1,080 కోట్లు జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరాయని, అవసరమైతే మరో రూ.6 వేల కోట్లను ఒకేసారి విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. వచ్చే 45 రోజుల్లో అన్ని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ క్యాలెండర్ సంవత్సరంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యల పరిష్కారానికి రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు భూసేకరణ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంత్రి సూచించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. కలెక్టర్ లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. దేశంలోనే ఒకేసారి భూసేకరణ కోసం భారీగా నిధులు అందుబాటులోకి తీసుకురావడం ఒక గొప్ప అవకాశమని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అధికారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కెఎస్ బి కుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కుమారస్వామి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డిపేటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం. ఏనుగులు నర్సింలు సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు, జీపీ ఓ రజని, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న రేషన్ కార్డులను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, వంగ గిరిధర్ రెడ్డి. లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జోటా రింగ్ చౌరస్తా గుంతల మయం



**వాస్తవం : సిరిసిల్ల**

జిల్లా కలెక్టరేట్ కూతవేటు దూరంలోని జోటా రింగ్ చౌరస్తా వద్ద రోడ్డు గుంతలమయంగా మారాయి. అయినప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవ డం లేరని సిపిఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్ ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయం జోటా చౌరస్తా వద్దా గుంతలమైన రోడ్డును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ... కలెక్టరేట్ కూతవేటు దూరంలోనే గుంతల మైన రోడ్డును ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రత్యక్షంగా సాక్ష్యంగా కనిపిస్తుందని, ముఖ్యంగా రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో రోడ్డు గుంతల మాయమై పాడైపోయినప్పటికీ కూడా పట్టించుకోకపోకపోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్టుగానే అనిపి స్తుందని, ఈ చౌరస్తాలో వందల కొద్ది వాహనాలు రోజు ప్రయాణం చేస్తాయని, ఈ రోడ్డులో ఏదైనా ప్రమాదం జరిగితే ప్రజలు ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారని మండిపడ్డారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డు బాగు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి,రాములు, నర్సయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతికి స్పందన

**మిట్టపల్లిలో రెవెన్యూ అధికారుల క్షేత్ర పరిశీలన**



**వాస్తవం : జైపూర్**

సోమవారం ప్రజావాణిలో మిట్టపల్లి గ్రామ బీఆర్ఎస్ వార్డు సభ్యులు, నాయకులు ఇచ్చిన వినతిపత్రానికి స్పందించి రెవెన్యూ అధికారు లు మంగళవారం రోజున మిట్టపల్లి గ్రామంలో క్షేత్ర పరిశీలన చేశారు. గ్రామం లోని సాకి కుంట చెరువు, బొందల గడ్డ (శ్మశానవాటిక) భూమి ఆక్రమణకు గురైన ప్రాంతాలను అధికారులు పరిశీలిం చారు. వర్షాల కారణంగా ప్రస్తుతం పరిశీలన చేసి చుట్టుపక్కల ఉన్న వారికి నోటీసులు ఇచ్చి, త్వర లో సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమస్యను త్వరిత గతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సర్వే కోసం అధికారులను పం పించిన జైపూ ర్ ఎమ్మార్వోకు బీఆర్ఎస్ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్ర పరిశీలనకు మిట్టపల్లి పంచాయతీ కార్యదర్శి, సర్వేయర్‌తో పాటు బీఆర్ఎస్ వార్డు సభ్యులు దుట సంతోష్, కొట్రంగి జ్యోతి-ఆంజనేయులు, బీఆర్ఎస్ సామాజిక మాధ్యమ కార్యకర్త రమటెంకి మల్లేష్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం

**- ప్రమాదాలను నివారిద్దాం**
**-రోడ్డు భద్రతపై విద్యార్థులతో అవగాహన**
**-కోనరావుపేట ఎస్ఐ రామ్మోహన్**



**వాస్తవం : కోనరావుపేట**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో ఎస్ఐ రామ్మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటకీయ రూపంలో హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ప్రాధాన్యత, ర్యాష్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్ అనర్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలువంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాఎస్ఐ రామ్మోహన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించడం వలన ప్రమాదాలు నివారించవచ్చు తెలిపారు.

## నేత్రదానంతో ఇద్దరికి చూపు

**నేత్ర దాన పక్షోత్సవాల్లో సిరిసిల్లలో ర్యాలీ**




**వాస్తవం : సిరిసిల్ల**

ఒకరి నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్ పిలుపునిచ్చారు. మనిషి జీవితం ముగిసిన తర్వాత కూడా అతని ద్వారా మరొకర జీవితంలో వెలుగును నింపగలడని, చూపును కోల్పోయిన వారికి కొత్త ఆశను అందించే మహత్తర సేవ నేత్రదానం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పేర్కొన్నారు. జాతీయ అంధత్వం, దృష్టి లోపాల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు జిల్లా వ్యాప్తంగా 41 వ నేత్రదాన పక్షోత్సవాల నిర్వాహణ లో భాగంగా మంగళవారం జిల్లా జనరల్ హాస్పిటల్ సిరిసిల్ల నుండి గాంధీ చౌక్ సిరిసిల్ల వరకు చేపట్టిన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి ఎంజేలా అల్ఫ్రేడ్ మాట్లాడుతూ నేత్రదానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, నేత్రదానానికి సంబంధించి ఉన్న అపోహలను తొలగించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఇంచార్జీ సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న అపోహలను తొలిగింది, మరణానంతరం నేత్రధానానికి కుటుంబ సభ్యులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తేజస్విని , జిల్లా అంధత్వ నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నయంజహా, నేత్ర వైద్య సహాయకులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో
వెలువడుతున్న అశేష పాఠకాదరణ ఉన్న
వాస్తవం
జనోదయ
తెలుగు దినపత్రికలకు
విలేకర్లు కావలెను.
సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో
9618616110, 8074124190

## చందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళాలు



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయానికి మంగళవారం మధ్యాహ్నం వెళ్లేసరికి తాళాలు వేసిన దృశ్యాన్ని" వాస్తవం" క్లిక్ చేసింది. ఓ పని కోసం గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లేసరికి తాళాలు వేసి ఉండడంతో అడిగేందుకు మనిసే దిక్కులేని పరిస్థితి ఉంది. గ్రామపంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, కారోబార్, కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ ఎవరో ఒకరు, కనీసం సఫాయి ఉంటే బాగుండేది. మరోసారి వెళ్లేసరికి ఎవరు లేరు. తాళం వేసి ఎవ్వరు లేకపోవడంతో పని కోసం వచ్చిన వారు తిరిగి వెళ్లారు.

## బొప్పపూర్ హెల్త్ సబ్ సెంటర్ తనిఖీ



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్ మంగళవారం ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొప్పాపూర్ ఉపకేంద్రం ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు సకాలంలో అందేలా సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని డీఎంహెచ్ఓ సూచించారు. గర్భిణీల ఆరోగ్య పరీక్షలు, టీకాలు, కుటుంబ సంక్షేమ సేవలు, సాధారణ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, అవసరమైన మందుల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ నయం జహా, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు సమక్షంలో అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు



**వాస్తవం : అందోల్**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలను మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అశోక్ గాడ్ జన్మదిన సందర్భంగా హైదరాబాదులోని మంత్రి నివాసంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ మటశీ బిక్షపతి తో పాటు అశోక్ గౌడ్ మాజీ మాంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు అశోక్ గౌడ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ బలుపేతం కోసం అందరూ కృషి చేయాలని సూచించారు.. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని మరి కొద్ది రోజులు ఓపిక పడితే అందరికీ మంచి రోజులు వస్తాయన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజేందర్రావు మాజీ ఏఎంసి డైరెక్టర్ మధు మాజీ వార్డ్ మెంబర్ మహేందర్ గౌడ్ నాయకులు లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని వెంటనే విడుదల చేయాలి

## బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య

**వాస్తవం : ఎన్టీపీసీ**

తెలంగాణ రాష్ట్రంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ఉందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య అన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలేజీలకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థుల చదువులు, పరీక్షలు,సర్టిఫికెట్లు మరియు తదుపరి విద్యావకాశాలపై ప్రభావం పడే పరిస్థితి ఏర్పడకూడదన్నారు.విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకూడదన్నారు.వెంటనే తెలంగాణ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కాలేజీలకు బకాయిలను పారదర్శకంగా చెల్లించాలి. విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు అందేలా చర్యలు తీసుకోవాలి. రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. బీజేపీ విద్యార్థుల పక్షాన నిలబడి, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల కోసం ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకువస్తుందని తెలిపారు. బీజేపీ నిర్వహిస్తున్న 48 గంటల లడాయికి పెద్దపల్లి జిల్లా తరఫున పూర్తి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు,ఆర్గెల్ శ్రవణ్,కుమార స్వామి,రజిత హనుమతు తదితరులు పాల్గొన్నారు.



# చెట్లగౌరారం గ్రామంలో పచ్చదనం పండుగ

## 2 వేల మొక్కలు నాటే కార్యక్రమం

## సర్పంచ్ దివ్య శ్రీహరి గౌడ్

**వాస్తవం : మనోహరాబాద్:**

పచ్చని పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా మనోహరాబాద్ మండలంలోని చెట్లగౌరారం గ్రామం లో భారీ మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ చింతకింది దివ్య శ్రీహరి గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా గ్రామంలో సుమారు రెండు వేల మొక్కలు నాటేందుకు చర్యలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది,పాలకవర్గ సభ్యులు,స్థానికులు, నాయకులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు.ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణను బాధ్యతగా తీసుకుని వాటిని పెంచాలని సూచించారు.పచ్చదనం పెంపుతో పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు గ్రామాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దవచ్చని సర్పంచ్ దివ్య శ్రీహరి గౌడ్ పేర్కొన్నారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని,వాటి పెరుగుదలపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.నేడు నాటే మొక్కే..రేపటి తరాలకు జీవనాధారం అనే సందేశంతో గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



# చెన్నూర్ క్యాంప్ కార్యాలయంలో బీఎల్ఏ-2 రెండో దశ శిక్షణ

**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు...చెన్నూర్ నియోజకవర్గంలోని ఎమ్ ఎల్ ఏ.క్యాంప్ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి చెన్నూర్ నియోజకవర్గ ఎస్ ఐ ఆర్.ఇన్‌చార్జి శ్రీ కోట్యా నాయక్ ఆధ్వర్యంలో చెన్నూర్ పట్టణం, చెన్నూర్ మండలం,భీమారం మండలం కోటపల్లి మండలాలకు చెందిన బి ఎల్ ఏ-2ల రెండో దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చెన్నూర్ మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్ , వైస్ చైర్మన్ నాయకపు వినయ్, 3వ వర్డ్ కౌన్సిల్ అంబటి శంకర్ , 5వ వార్డు కౌన్సిలర్ చెన్నూరి స్వప్న రాజేష్ ,కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సాహిర్ , చెన్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్ తివారి ,చెన్నూర్ టౌన్ కన్వీనర్ లింగంపల్లి మహేష్, చెన్నూర్ మండల అధ్యక్షులు ముత్యాల బాప గౌడ్,కోటపల్లి మండల పార్టీ అధ్యక్షులు, కాట్రాల మల్లయ్య , భీమారం మండల అధ్యక్షులు పొందేటి రవి, పాతర్ల నాగరాజు వివిధ గ్రామ పంచాయతీ సర్పంచులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై బి ఎల్ ఏ-2లకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అవసరమైన సూచనలు, మార్గనిర్దేశం అందించనున్నారు.



# మహా ధర్నాకు ఉద్యోగుల సమరభేరి

**జైపూర్ : వాస్తవం**



ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పింఛనుదారుల సమస్యల పరి ష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వ ర్యంలో ఈ నెల 27న నస్పూర్ ఐడీఓసీ వద్ద మహా ధర్నా నిర్వ హించనున్నారు.ఈ ధర్నాకు సుమారు మూడు వేల మంది ఉద్యోగులు హాజరయ్యేలా సంఘ నాయకులు ఏర్పాట్లు చేస్తు న్నారు. ధర్నా సన్నాహకాల్లో భాగంగా మంగళవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, వైద్య, పోలీసు శాఖ కార్యాలయాల్లో ఉద్యోగులతో సమావేశాలు నిర్వ హించారు.డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలని ఐక్య కార్యా చరణ సమితి జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి పిలుపునిచ్చారు.

**ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు**

- వేతన సవరణ సంఘం సిఫార్సుల అమలు
- ఆరు కరువు భత్యాల చెల్లింపు
- సీపీఎస్ విధానం రద్దు, పాత పింఛను విధానం పునరుద్ధరణ
- ఉద్యోగుల ఆరోగ్య పథకం పూర్తి స్థాయిలో అమలు
- మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలో 17 శాతం ఇంటి అద్దె భత్యం అమలు
- నిలిచిపోయిన ఆర్థిక ప్రయోజనాల విడుదల

ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి, సహ అధ్యక్షులు పొన్న మల్లయ్య, శ్రీపతి బాపు రావు, ఉపాధ్యక్షులు బొడ్డు శ్రావణ్ కుమార్, నాగుల గోపాల్, ఆర్థిక కార్యదర్శి సతీష్ కుమార్ తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేలాల గ్రామంలో వన మహోత్సవం



**జైపూర్ : వాస్తవం**

వేలాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక పల్లె దవాఖాన ఆవరణలో పలు రకాల మొక్కలను నాటారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడం,పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ భాగస్వాములై మొక్కలను పెంచాలని ఈ సందర్భంగా నిర్వాహకులు కోరారు. నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డేగ స్వప్న నగేష్, ఉప సర్పంచ్ సుందిళ్ల రాజలింగు, పంచాయతీ కార్యదర్శి రాకేష్, వార్డు సభ్యులు, పల్లె దవాఖాన సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు.

# పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత అనివార్యం

## కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్




**వాస్తవం : హుస్నాబాద్ :**

పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత కూడా అనివార్యమని 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని 11వ వార్డు సిపిఎస్ పాఠశాలలో వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ ఆధ్వర్యంలో సఫాయి అప్నా, బీమారీ భగావో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వరప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పాత టైర్లు, కుండలు, రంజన్లు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.చేతులను పరిశుభ్రంగా కడుక్కోవడం ద్వారా డయేరియా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను నివారించవచ్చని అన్నారు. పాఠశాల పరిసరాల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించి ఆరోగ్యకరమైన వాతావరణం కోసం సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి,పాఠశాల అధ్యాపకులు,మున్సిపల్ ఎస్ఐ బాల ఎల్లం, జవాన్ ప్రభాకర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూచారం కేజీబీవీలో తహసీల్దార్ తనిఖీలు



**వాస్తవం : మనోహరాబాద్:**

మండలంలోని కూచారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తహసీల్దార్ ఆంజనేయులు మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు,అవసరాలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో అమలవుతున్న ఫుడ్ మెనూను పరిశీలించిన ఆయన,విద్యార్థినులకు నాణ్యమైన భోజనం,అవసరమైన సౌకర్యాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని,వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.అనంతరం పాఠశాల నిర్వహణపై ప్రధాన ఉపాధ్యాయురాలు గౌతమిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# కస్తూర్బా పాఠశాలలో వనమహోత్సవం

## మొక్కలు నాటిన అధికారులు, ప్రజా ప్రతినిధులు



**వాస్తవం : జైపూర్**

జైపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జి. కిషన్ వందనం స్వీకరించిన అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడానికి, పచ్చదనాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలను కాపాడటం ద్వారానే రాబోయే తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని చెప్పారు. ఇంట్లో జరిగే శుభకార్యాలకు గుర్తుగా ప్రతి ఒక్కరూ ఐదు రకాల మొక్కలు నాటాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు సూచించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్,సర్పంచ్ గూడెల్లి శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యక్రమ అధికారి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు, తహసిల్దార్ వనజా రెడ్డి, పౌర సరఫరాల అధికారి రామకృష్ణ, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి కే. ఫణి బాల, సహాయ కార్యక్రమ అధికారి బి. బాలయ్య, సమన్వయకర్త రాజమొగిలి, పంచాయతీ కార్యదర్శులు ఏ.సత్యనారాయణ, బి. ఉదయ్ కుమార్, పి.సురేష్, సాంకేతిక సహాయకులు శృతి, శిరీష, ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.



# వరంగల్‌లో భారీ గంజాయి పట్టివేత

## 251 కిలోల గంజాయి స్వాధీనం, అంతర్రాష్ట్ర స్మగ్లర్ అరెస్ట్



**వాస్తవం : వరంగల్ ప్రతినిధి:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పోలీసులు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భారీ విజయం మంగళవారం సాధించారు.ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ఆధ్వర్యంలో దామెర పోలీ సులు అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ ను అరెస్ట్ చేశారు. నిందితుడి ఇంటి నుండి సుమారు రూ.1 కోటి 25 లక్షల విలువైన 251 కిలోల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, రూ.9 వేల నగదు, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన నిందితుడిని ముదిగొండ నాగేశ్వరరావు (55), పులుకుర్తి గ్రామం, దామెర మండలం, హన్మకొండ జిల్లాగా గుర్తించారు.పోలీసుల ప్రాథమిక విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నిందితుడు తన నెట్ వర్క్ ద్వారా ఒడిశా రాష్ట్రానికి చెందిన రమేష్ మరియు సుధాకర్ వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఉర్దూ, రాందాస్ శేషరావు బీరదార్, అక్లీం, షారుఖ్ ఖాన్, షేక్ అక్బర్, నూనావత్ రాజు తదితరుల ద్వారా ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తేలింది.నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు మిగతా రాష్ట్రాల్లో పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.., మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై తెలంగాణ పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని, యువత బంగారు భవిష్యత్తును కాపాడేందుకు ప్రజలు కూడా సహకరించాలని, ఎవరైనా గంజాయి విక్రయాలు, వినియోగంపై సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన పరకాల ఏసీపీ సతీష్ బాబు, శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ సంతోష్, దామెర ఎస్ఐ వీరభద్రరావు, శాయంపేట ఎస్ఐ పరమేశ్వర్, పరకాల ఎస్ఐ రఘుపతి, ఏఏఓ సల్మాన్ పాషా, దామెర, శాయంపేట కానిస్టేబుళ్లను కమిషనర్ మనస్ఫూర్తిగా అభినందించారు.

# నిషేధిత జాబితాలో చేర్చిన కుత్బుల్లాపూర్ భూములను వెంటనే తొలగించాలి

## ప్రజల భూములను 22ఏ లో నిషేధిస్తే.. ప్రజలు నిన్ను నిషేధిస్తారు
## సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.. తప్పు చేసిన వారిని శిక్షించాలి : తన్నీరు హరీష్ రావు
## 22ఏ బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్సీ:**

మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఎం.జే. గార్డెన్స్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 22ఏ బాధితుల సమస్యలపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి హరీష్ రావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. పద్మారావు నగర్ ఫేజ్ 1 కాలనీకి చెందిన విజయ్ అనే వ్యక్తి చెబు తున్నడు. 58 సంవత్సరాల కింద లే అవుట్ అయిం దన్నా.. నేను సెకండ్ పర్చేజర్‌ను (కొనుగోలుదారు). గిప్పుడు తీసుకొనిపోయి దాన్ని 22ఏలో పెట్టుడు.. ఇదేం పిచ్చితనం.. ఇదేం తుగ్లక్ చర్య అని చెప్తున్నడని అన్నారు. చంద్రశేఖర్ ముదిరాజ్ స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ.. మహబూబ్‌నగర్‌కు చెందిన ఓ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే విల్లాకు రూ.30 వేలు, ప్లాటుకు రూ.30 వేలు ఆ పైసలు తీసుకుపోతనే గవర్నమెంట్‌లో పని అయితది.. ఏజెంట్లు తిరుగుతున్నరన్నా అని చెప్తున్నడు. అంటే 22ఏలో పెట్టుడు ముఖ్యమంత్రి, పొంగులేటి ఏజెంట్లు ఇవాళ కాలనీల మీద, గ్రామాల మీద పడి తిరుగుతున్నరు. మీరు డబ్బులు ఇయ్యండి.. 22ఏలో నుంచి తీసేస్తమంటురన్నాడని హరీశ్ రావు తెలిపారు.నిన్న ఒకాయన తెలంగాణ భవన్‌కు వచ్చిండు.. అమీన్‌పూర్ అనుకుంటా..మా భూమి ఎందుకు 22ఏలో పెట్టిర్రు అని ఎమ్మార్వో దగ్గరకు పోయిండట. మాకు తెల్వదు.. ఆర్డీవోను పోయి అడుగుపో అన్నడట. ఆర్డీవో దగ్గరకు పోతే పోయి కలెక్టర్‌ను అడుగుపో అన్నడట. ఇది నేను కాదు.. గవర్నమెంట్ నిర్ణయం తీసుకున్నది. గవర్నమెంట్‌ను అడుగుపో అన్నడట. బయటకు వచ్చినంక ఓ బ్రోకర్ కలిసిండట. చూడు బై వట్టిగా తీసేస్తరా..? బర్రె పాలు ఉత్తగనే ఇస్తదా.. సొప్ప వేస్తేనే పాలు ఇస్తది. గదేందో చూసుకోపో అంటుండట. ఈ 22ఏ వెనుకున్న కథేందంటే కమీషన్లు దొబ్బుడని హరీశ్ రావు ఫైర్ అయ్యారు. ఎవడు ఈ భూములను నిషేధిత జాబితాలో పెట్టమని చెప్పాడని హరీశ్ రావు ప్రశ్నించారు. ఇన్ని లక్షల మంది నిద్ర లేని రాత్రులు గడపడానికి కారకుడైన వాడిని శిక్షించాలి ఈ భూములను రేపు నిషేధిత జాబితా నుండి తీసేసినా, మళ్లీ పెడతారేమో అని భయపడి కొనడానికి ఎవరైనా ముందుకు వస్తారా..? ఇవాళ ఆస్తుల విలువ పడిపోయి.. ఇంతమందిని ఆగం చేయడానికి కారణమైనోడు ఎవడో తెలియాలి కదా.. అన్నారు. దీనిపై ఎంక్వైరీ జరగాలా.. వద్దా..? అందుకే దీని మీద తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెటాట్టమంటున్నారు. మర్యాద కొద్దీ తీసి.. తప్పు చేసిన వాడిని శిక్షించి నిర్ణయం తీసుకుంటే మీరు బతుకుతరు. పరిష్కరించకపోతే ఈ ప్రజల పాదాల కింద నలిగి చస్తరు జాగ్రత్త అని హెచ్చరించారు.



# జపాన్ పర్యటనలో మంత్రి డా. జి. వివేక్

## అంతర్జాతీయ స్థాయిలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి జపాన్‌లో పర్యటిస్తున్నారు.పర్యటనలో భాగంగా కిండాయ్ యూనివర్సిటీని సందర్శించి, జపాన్‌లో అమలవుతున్న నైపుణ్యాభివృద్ధి, ఆధునిక సాంకేతికత, పరిశోధన పరిశ్రమ--విద్యాసంస్థల అనుసంధాన విధానాలను పరిశీలించారు.జపాన్‌లోని పరిశ్రమలు, విద్యాసంస్థలతో సహకారాన్ని పెంపొందించి తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు, ఆధునిక నైపుణ్యాలు అందించే దిశగా ఈ పర్యటన కీలకంగా నిలవనుంది.తెలంగాణ యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు అందించడమే నాలక్ష్యం అని మంత్రి వివేక్ తెలిపారు.

# నూతన బస్ స్టాండ్‌కు భూమి మార్పిడి వేగవంతం చేయాలి

## మంత్రి పొంగులేటికి ఎంపీ కడియం కావ్య వినతి



**వాస్తవం : వరంగల్ జిల్లా ప్రతినిధి**

కాజీపేటలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నూతన బస్‌స్టాండ్ నిర్మాణానికి సంబంధించిన భూమి మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ కడియం కావ్య, ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.కాజీపేట సిగ్నల్ జంక్షన్ వద్ద నూతన బస్‌స్టాండ్ నిర్మాణం కోసం అవసరమైన స్థలంలో దక్షిణ మధ్య రైల్వేకు చెందిన భూమి ఉందని, ఆ భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో సమాన విలువ ప్రాతిపదికన మార్పిడి చేసేందుకు రైల్వే శాఖ ప్రతిపాదించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో జిల్లాలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి, రైల్వేతో ప్రతిపాదిత భూముల మార్పిడికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూమి లభ్యత, అనుకూలతను పరిశీలించి నిబంధనల ప్రకారం అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు.కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణం పూర్తయితే కాజీపేటతో పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ పేర్కొన్నారు. రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో భూమి మార్పిడి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ పనులకు మార్గం సుగమం చేయాలని కోరారు.

# ఉచిత నోట్ బుక్స్ పంపిణీ



**వలిగొండ : వాస్తవం :** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలను యాదాద్రి భువనగిరి జిల్లా నోడల్ అధికారి శ్రీ బి.సురేష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలనుసద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, గంజాయి, మద్యము, సెల్ఫోన్ బైక్ రైడింగ్, మొదలగు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా, చదువుపై శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నోట్ బుక్స్‌ను కళాశాలలోని ప్రతి విద్యార్థికి 12 ఉచిత నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.నరేందర్ రెడ్డి అధ్యాపకులుపరశురాములు, గణేష్, వెంకట చారి మురళి భిక్షం సురేష్ కృష్ణ స్వప్న, మృదుల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గోశాలలో రాజన్న కోడెలు మృతి



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణ శివారు తిప్పాపూర్ శివారులోని గోశాలలో వేములవాడ రాజన్న కోడెలు మంగళవారం చెందాయి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కి ఇష్టమైన భక్తులు కోడెలు కానుకగా అందిస్తారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పీత్రి పాత్రమైన కోడెల మొక్కలు సమర్పించడం భక్తుల ప్రగడ విశ్వాసం. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కోడెలకు తిప్పాపూర్ శివారులో నిర్మించిన గోశాలలో పోషణ నిర్వహించడం జరుగుతుంది. గోశాలలో 250 కోడెలకు మించి 480 కోడెలు ఉన్నాయి. గోశాలలో ఇప్పటికే పలు పర్యాయాలు కోడెలు మృతి చెందాయి. గోశాలలో సరైన సౌకర్యాలు లేక పారిశుధ్యం లోపం పరిశుభ్రత నిర్లక్ష్యంతో అనారోగ్యం పాలైన తాజాగా 5 రాజన్న కోడెలు మృతి చెందాయి.అర్హత రైతులకు వ్యవసాయయోగానికి జిల్లా కలెక్టర్, ఆలయం ముఖ్య కార్యాచరణ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారుల సమక్షంలో ఉచిత కోడెలు పంపిణీ చేయడం జరుగుతుంది. గోశాలలో పరిమితకు మించి ఎక్కువగా కోడెలు ఉన్నా పంపిణీ చేయలేకపోయారు.గోశాలలో సరైన వైద్యం లేనందు వల్లే మృతి చెందాయని విశ్వహిందూ పరిషత్ ఆరోపించింది. మూగజీవాల మృత్యువాత కు అధికారులు బాధ్యత వహించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు.

# స్మార్ట్ ఫోన్ లేని రైతుల పరిస్థితి ఏమిటి?



**వాస్తవం : హుస్నాబాద్ :**

స్మార్ట్ ఫోన్ లేని రైతులు యూరియాను ఎలా బుక్ చేసుకుంటారని బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున్ రెడ్డి ప్రశ్నించారు? పాత పద్ధతిలోనే ఎరువులు రైతులకు అందించి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరుతూ హుస్నాబాద్ డివిజనల్ వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏఈ శ్రేయ కు వినతి పత్రం ఇచ్చారు. ఎరువుల కోసం తీసుకువచ్చిన యాప్ తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చాలామంది రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు లేవని, అలాంటి రైతుల పరిస్థితి ఏమిటన్నారు. కాబట్టి యాప్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వరి నాట్లు దాదాపు పూర్తయ్యే దశకు వచ్చాయని, అలాగే వర్షాభావం కూడా తక్కువగా ఉందని, కొద్ది మేరకే రైతులు వరి వేయడం వల్ల సరిపడా యూరియా ను అందించకపోతే ఎలా అన్నారు. సాగుకు తగ్గట్టు యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఫర్టిలైజర్ షాపుల్లో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మే షాపులపై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యం గా రైతులకు యూరియా కొరత లేకుండా చూసి సహకరించాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ నాయకులు మార్క శ్రీనివాస్ గౌడ్, యాస శ్రీనివాస్, ఈరుగు రమేష్, ఐలేని గాల్ రెడ్డి, కనకయ్య, రాజు నాయక్, తిరుపతి నాయక్, బత్తుల కొమురయ్య ఉన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# వసూల్ రాజాలపై చర్యలు తీసుకోవాలి

## ది సిటిజెన్స్ కౌన్సిల్

**వాస్తవం : రాజేంద్రనగర్**

పేద వీధి వ్యాపారుల జీవనోపాధికి తీవ్ర అన్యాయం చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వసూల్ రాజాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నార్సింగ్ మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ ను ది సిటిజన్స్ కౌన్సిల్ చైర్మన్ సీతారాం ధూళిపాళ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మణికొండ మున్సిపాలిటీలో థాయ్ బజార్ పేరుతో వీధి వ్యాపారుల వద్ద డబ్బుల వసూలు జరిగేవన్నారు. దీన్ని నిరోధించడానికి వీధి వ్యాపార నియంత్రణ చట్టం 2014 అమలు చేయాలని కోరుతూ ది సిటిజన్స్ కౌన్సిల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాలతో థాయ్ బజార్ పేరుతో డబ్బుల వసూళ్ల పర్వం నిలిచి చిరు వ్యాపారులకు ఊరట లభించిందన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ కేవలం స్ట్రీట్ వెండర్స్ మాత్రమే వ్యాపారం చేయాలని పారిశుద్ధ్యం కోసం 50 రూపాయలను చెల్లించాల్సిందిగా




నిర్ణయించారన్నారు. ఇందుకు విరుద్ధంగా చెత్త లేకున్నా ఉన్నట్లుగా చూపిస్తూ వీధి వ్యాపారుల వద్ద అధికారికంగా 1000, అనధికారికంగా మరో వెయ్యి వసూలు చేస్తున్నట్లు ఆరోపణ వస్తున్నాయని తెలిపారు. చట్ట విరుద్ధంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు ఉపేంద్ర నాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణరావు, కార్యదర్శి ఆరిఫ్ మహమ్మద్, సభ్యులు రామసుబ్బారెడ్డి, సాగర్, మాజీ కోశాధికారి దిలీప్ కక్కడ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 97తో విద్యా ప్రమాణాలకు ప్రమాదకరమే

## నగర కార్యదర్శి బత్తుల రాజు

**వాస్తవం : హుస్నాబాద్ :**

జీవో 97 తో విద్యా ప్రమాణాలకు, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదకరం ఏర్పడే ఆస్కారం ఉందని హుస్నాబాద్ నగర కార్యదర్శి బత్తుల రాజు అన్నారు. ఆగస్టు 25 ఏబీవీపీ తలపెట్టిన పాలిటెక్నిక్ కళాశాలల రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా హుస్నాబాద్ లోని పాలిటెక్నిక్ పాలిటెక్నిక్ కళాశాలలో బందు పాటించారు. తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు సంబంధించిన జీవో నంబర్ 97 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పాలిటెక్నిక్ విద్య అనేది పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు మార్గం చూపుతున్న కీలకమైన విద్యా వ్యవస్థ అని చెప్పారు. అలాంటి వ్యవస్థకు సంబంధించి విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపే నిర్ణయాలను ప్రభుత్వం పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. జీవో 97 అమలుతో పాలిటెక్నిక్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు, భవిష్యత్ ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు మరి



యు సాంకేతిక విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు.విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు విద్యా రంగానికి చెందినవారి అభిప్రాయాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి నిర్ణయాలు అమలు చేయడం సరికాదని పేర్కొన్నారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇప్పటికే అధ్యాపకుల కొరత, మౌలిక సదుపాయాల సమస్యలు, ప్రయోగశాలలు మరియు ఆధునిక సాంకేతిక పరికరాల కొరత వంటి సమస్యలు ఉన్న నేపథ్యంలో, విద్యార్థులపై అదనపు ప్రభావం చూపే విధానాలను అమలు చేయడం వల్ల వారి భవిష్యత్తు మరింత అనిశ్చితిలో పడే ప్రమాదం ఉందన్నారు.కాబట్టి ప్రభుత్వం జీవో 97ను తక్షణమే రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యను మరింత బలోపేతం చేసే విధంగా సమగ్ర విధానాన్ని రూపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్,జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ చరణ్,నగర ఉపాధ్యక్షులు సంతోష్,నగర సంయుక్త కార్యదర్శి రంజిత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవం వార్తకు స్పందించిన అధికారులు

## పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కల తొలగింపు

### గ్రామస్తుల కృతజ్ఞతలు

**వాస్తవం : మద్దూరు**

దూల్మిట్ట మండలం లింగాపూర్ గ్రామంలో పల్లె ప్రకృతి వనం పిచ్చి మొక్కలతో నిండిపోయిందని, పిచ్చి మొక్కలతో నిండిన పల్లె ప్రకృతి వనం అనే శీర్షికతో గురువారం వాస్తవం దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు తక్షణమే స్పందించారు.వార్తపై స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు, పంచాయతీ సిబ్బందితో కలిసి మంగళవారం పల్లె ప్రకృతి వనంలో విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించి, వనాన్ని శుభ్రం చేశారు. పార్కులో ఉన్న చెట్లకు, మొక్కలకు అడ్డుగా ఉన్న కలుపు మొక్కలను తీసివేసి, నడక దారిని కూడా శుభ్రం చేశారు.గ్రామంలో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ఇలా పిచ్చి మొక్కలతో నిండిపోవడంపై గ్రామస్తులు గత కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో వాస్తవం పత్రికలో వార్త రావడంతో అధికారులు స్పందించి శుభ్రం చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నా




రు.సమస్యను వెలుగులోకి తెచ్చి, అధికారులు స్పందించేలా వార్తను ప్రచురించిన వాస్తవం యాజమాన్యానికి, రిపోర్టర్‌కు లింగాపూర్ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**వాస్తవం ఎఫెక్ట్**



## మాస్టర్ మైండ్స్‌లో రోబోటిక్స్‌పై అవగాహన

**వాస్తవం : హుస్నాబాద్ :**

విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు పాఠశాలల్లో రోబోటిక్స్‌పై అవగాహన కార్యక్రమశి మాస్టర్ మైండ్స్ హై స్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్స్ ద్వారా సెన్సర్లు, మైక్రోకంట్రోలర్లు, కోడింగ్ వంటి అంశాలను ప్రాథమిక స్థాయిలో పరిచయం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు రోబోట్‌ల పనితీరు, వాటి ఉపయోగాలు, భవిష్యత్‌లో రోబోటిక్స్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. స్వయంగా చిన్న ప్రాజెక్టులను రూపొందించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యం, శాస్త్రీయ ఆలోచన, టీమ్‌వర్క్ అభివృద్ధి చెందుతాయని రోబోటిక్ ట్రైనర్ క్రిష్ తెలిపారు. పాఠశాల స్థాయిలో రోబోటిక్స్ విద్యను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ సాంకేతిక రంగాలకు విద్యార్థులను సిద్ధం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జోనల్ మేనేజర్ డి. బాల కిషన్ , బి. వినోద్ కుమార్, ప్రిన్సిపాల్ మాధవి లత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

### 38వ డివిజన్ కార్పొరేటర్ రాము

**వాస్తవం : గోదావరిఖని**

మంగళవారం వినోబా నగర్ ఎంపిపిఎస్ అడ్డగుంటపల్లి హనుమాన్ నగర్ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నెలకంటి రాము మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలని నాటాలని అన్నారు. మొక్కలు నాటడం వల్ల మన ప్రాంతం వాతావరణ కాలుష్యాన్ని



అరికట్టడానికి ఎంతో తోడ్పడుతుందన్నారు. పర్యావరణాన్ని మొత్తం పచ్చదనంతో నింపే విధంగా అలాగే ఈ మొక్కలు నాటడంతోపాటు వాటిని కూడా సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకున్నట్లయితే మన ప్రాం తమంతా కూడా పచ్చదనంతో నిండిపోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోపి, సాగర్, మంథని వినయ్, కేసరపూ రాకేష్ కొక్కుల అంజి సావల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో తోటి మిత్రుడికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు




**వాస్తవం : వలిగొండ**

మండల పరిధిలో వేములకొండ గ్రామంలో 2000--2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ సహచరుడు కందుకూరి రాజు అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న విషయం తెలుసుకుని మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించారు.పదో తరగతి పూర్వ విద్యార్థులందరూ కలిసి రూ.30,000 ఆర్థిక సహాయాన్ని సేకరించి, ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్ బోద్రబోయిన దయాకర్ కాడిగళ్ల కుమార్‌లి చేతుల మీదుగా కందుకూరి రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని, అతనికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ఆపద సమయంలో తోటి మిత్రుడికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులను పలువురు అభినందించారు.

## రక్షాబంధన్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

### ఆర్ఎస్ఎస్ మండల కార్యవాహ బేజగం సురేష్



**వాస్తవం : బెజ్జంకి ఆగస్టు 25**

బెజ్జంకి ఆర్ఎస్ఎస్ ఖండ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న రక్షాబంధన్ ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ మండల కార్యవాహ బెజగం సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ, రక్షాబంధన్ ఉత్సవ కార్యక్రమానికి ప్రముఖ సామాజిక సమరసత వేదిక కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ ప్రసంగించనున్నట్లు తెలిపారు. ధర్మం కోసం, సమాజం కోసం, సంస్కృతి కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండలం లోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ఆగస్టు 27, 20 26న సాయంత్రం 5 గంటలకు నర్మదా గార్డెన్స్, బెజ్జంకిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు,యువత,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్షాబంధన్ ఉత్సవాన్ని విజయ వంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సాహితీ పురస్కార ప్రదానం




**వాస్తవం : చందుర్తి**

ప్రముఖ కవి, బహుభాషావేత్త, రచయిత డాక్టర్ నలిమెల భాస్కర్‌కు డాక్టర్ దేవులపల్లి రామానుజరావు 109వ జయంతి వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో మంగళవారం సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ సాహిత్యం, కవిత్వం, అనువాద ప్రక్రియలపై చేసిన సుదీర్ఘ ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. పురస్కార ప్రదానోత్సవాన్ని పురస్కరించుకొని 'మై గిఫ్ట్' సంస్థ తరపున డా. నలిమెల భాస్కర్‌ను కార్యక్రమానికి హాజరైన అతిథుల చేతుల మీదుగా ఆత్మీయంగా సత్కరించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, కోశాధికారి మంత్రి రామారావు, పరిషత్తు ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ. సిల్మానాయక్, ప్రముఖ రచయిత, బహుభాషావేత్త డాక్టర్ పొన్నం రవిచంద్ర, సినిమా డైరెక్టర్ జివి శ్యాంసుందర్ లాల్, ఐఏఎస్, డాక్టర్ పెరుక రాజు, బహుభాషావేత్త, ఆర్మీ అధికారి, అన్నవరం దేవేందర్, ఎన్ సత్యనారాయణ, కూకట్ల తిరుపతి, ఎన్. సావిత్రి, ఎ రాజేశ్వరి, బి.వి.ఎన్. స్వామి, మద్ది కుంట లక్ష్మణ్, చంద్రయ్య శివన్న, నిజాం కళాశాల పరిషత్తు కార్యక్రమాల సమన్వయకర్త రింగు రామమూర్తితో పాటు పలువురు సాహితీవేత్తలు, విద్యార్థులు, యువత, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### మన్నే గోవర్ధన్ రెడ్డి



**వాస్తవం : జూబ్లీహిల్స్**

ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో చేపట్టిన "సమస్యలపై సమరం" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మన్నే గోవర్ధన్ రెడ్డి మంగళవారం ఖైరతాబాద్ డివిజన్‌లోని బీజేఆర్ నగర్, మహాభారత్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బీజేఆర్ నగర్‌లో కలుషిత నీటి సమస్య, స్ట్రీట్ లైట్ల సమస్యలను స్థానికులు గోవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు స్థానికులు.వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు.అలాగే బీజేఆర్ నగర్‌లో ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమస్యపై ఎలక్ట్రికల్ ఎస్ఈ, డీఈ, ఏఈ అధికారులకు లేఖ ద్వారా తెలియజేసి, ప్రతిరోజూ అధికారులతో ఫాలోఅప్ చేస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ క్రమంలో అధికారులు స్పందించి మంగళవారం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు.

# కె.ఆర్ ఉన్నమాట






**ఆంధ్రజ్యోతి** సంస్థల ఎండి వేమూరి రాధాకృష్ణ ప్రతీ ఆదివారం రాసే లేదా రాయించుకునే కొత్తపలుకు శీర్షికలో అనేక అవాస్తవాలు, అర్ధ సత్యాలు ఉండటం పరిపాటే.ఈ ఆదివారం కూడా వేమూరి కొత్తపలుకు అబద్ధాల పలుకుగానే ఉందని చెప్పొచ్చు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని బలవంతుడిగా చూపించడానికి వేమూరి రాధాకృష్ణ ఆపసోపాలుపడటం గమనార్హం.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీద మంత్రి కొండా సురేఖ కుమార్తె చేసిన తీవ్రమైన అవినీతి ఆరోపణలపై ఒక్కసారి రేవంత్ శిబిరం ఉక్కిరిబిక్కిరైన సంగతి తెల్సిందే.కొండా సుష్మితకు ముందే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోపాటు బీఆర్ఎస్ నుంచి గెలుపొంది కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, దానం నాగేందర్‌లు రేవంత్ పాలనా సామర్థ్యంపైన పెదవి విరవడం తెల్సిందే. సీఎంగా మూడేండ్లు పూర్తి చేసుకోబోతున్న రేవంత్ రెడ్డి సీఎం కుర్చీకి ఎసరు వచ్చిందనే ప్రచారం జోరుగా సాగుతోంది.వాస్తవానికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలా? లేక రేవంత్ నోటి దురుసుతనమో ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరికి తెలియపోవడం విడ్డూరంగా ఉంది. ఇక కాంగ్రెస్‌లో రేవంత్‌కు ప్రత్యామ్నాయం లేదని వేమూరివారు సెలవివ్వడం పూర్తిగా విడ్డూరం.ఆంధ్రజ్యోతి వంటి మీడియాలు,ఓ వర్గం వ్యక్తులకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అత్యంత బలవంతుడిగా కన్పించొచ్చు.. ఆయనకు ప్రత్యామ్నాం లేదని అనుకోవడంలో విచిత్రం ఏమీ లేదు.ఎందుకంటే తెలంగాణలో ఉన్న తెలుగుదేశం అభిమానులు,ఏపీలో వైఎస్ జగన్‌ని జీర్ణించుకోలేని ఓ వర్గం మీడియాలు రేవంత్ నాయకత్వం మీద మొదటి నుంచి అభిమానం చూపెడుతూనే ఉన్నాయి.ఇదే కోణంలో వేమూరివారు కాంగ్రెస్‌లో రేవంత్‌కి ప్రత్యామ్నాయం లేదని రాసుకొచ్చారు.ఇలా వేమూరి రాయడం వెనక ఇంకేదైనా ఉద్దేశం ఉండిఉండొచ్చు.రేవంత్‌ని సీఎం సీటుమీద నుంచి దించరాదని,అలా దించితే ప్రత్యామ్నాయం లేదని కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ పక్షాన వేమూరి వకాల్తా పుచ్చుకున్నట్లుగా ఉంది.రేవంత్‌కు ప్రత్యామ్నాయం లేదని చెప్పుకోవచ్చు.కానీ వాస్తవం వేరు.కాంగ్రెస్‌లో రేవంత్ కన్నా బలమైన సమర్థవంతమైన నేతలకు కొదవలేదు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పూర్తిగా నరనరాన జీర్ణించుకున్న నాయకులు అనేకమంది ఉన్నారు.ఈ విషయం వేమూరి రాధాకృష్ణ గుర్తెరగపోవడం విచిత్రం .ఇక వేమూరి మరో అంశాన్ని వేమూరి ప్రస్తావించారు.తెలంగాణలో రేవంత్ నాయకత్వాన్ని బలహీనపర్చడానికి ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ జట్టుకట్టారని, కొండా సురేఖ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు జగన్‌కి అత్యంత సన్నిహితులని ఇప్పుడు వారు చేస్తున్న ఆరోపణల వెనక జగన్ ఉండి ఉండొచ్చనే అనుమానాన్ని వేమూరి వ్యక్తం చేయడం ఆయన కలం పూర్తిగా నడిబజార్లో నగ్నంగా నాట్యం చేయడం వంటిదే.కొండా సురేఖను



## కాంగ్రెస్‌లో రేవంత్‌కు ప్రత్యామ్నాయం లేదా?

# రేవంత్‌కు వేమూరి టానిక్

తన స్టూడియోలోనే కూర్చోబెట్టి జగన్‌ని తిట్టించిన విషయం వేమూరి మర్చిపోయారో ఏమో తెలియదు..ఇప్పుడు రేవంత్‌ని వ్యతిరేకించారు కాబట్టి సురేఖ జగన్ మనిషి అయిపోయారు.ఇదీ వేమూరి జర్నలిజంలో ఉన్న నిజాయితీ.రాజగోపాల్ రెడ్డి,పొంగులేటి వంటి నేతలు వైఎస్ జగన్‌కి మిత్రులే కావచ్చు.కానీ రేవంత్ రెడ్డి మీద కుట్రలు చేసే రాజకీయాలు అవసరం ఉండవు.ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే రేవంత్‌ని నాశనం చేస్తున్నది వేమూరి రాధాకృష్ణనే అనేవారు అధికంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రతినిధిగా కాంగ్రెస్ వాదులు, కార్యకర్తలు రేవంత్‌ని విశ్వసించకపోవడానికి ఇలాంటి మీడియాలే కారణం.అహో..ఒహో అంటూ నిత్యం రేవంత్ భజన చేస్తే ఆయనకు మేలు చేయడం కన్నా కీడే ఎక్కువగా చేస్తున్న విషయం మరువరాదు.ఇక రేవంత్ సోదరుల అవినీతి మీద కూడా వేమూరి ప్రస్తావించారు. పాలన మీద వారి జోక్యం ఉండి ఉంటే దాన్ని రేవంత్ సరిచేసుకోవాలని సన్నాయి నొక్కులు నొక్కారు వేమూరి.ప్రపంచంలో ఉన్న బొక్కలన్నీ లెక్కించే సామర్థ్యం ఉన్న జర్నలిస్టు వేమూరి.అమెరికా అధ్యక్షుడు ట్రంప్,భారత ప్రధాని మోడీ ఇద్దరూ ఏకాంతంగా చర్చలు జరిపితే ఆ విషం అర క్షణంలో పూసగుచ్చినట్లు వివరించే సామర్థ్యం ఉన్న గొప్ప జర్నలిజం వేమూరిది కదా? మరి ఇంత గొప్ప జర్నలిజం చేతిలో ఉన్నప్పుడు అన్ని సలహాలు ఇస్తున్నప్పుడు సీఎం సోదరుల అవినీతి వ్యవహారాల్లో నిజానిజాలను వేమూరి రాధాకృష్ణ తెలుసుకోలేకపోవడం విడ్డూరంగా ఉంది. తొండలు గుడ్లుపెట్టే నేలల్లో మయూరాలు నాట్యమాడుతున్నాయని అక్షరీకరించే కళాత్మక జర్నలిజం ఉన్న మీడియాని చేతిలో ఉంచుకుని రేవంత్ సోదరుల వ్యవహారాన్ని వేమూరి ఎందుకు వెలికి తీయడం లేదో? ఇలా ఒకటా రెండా అనేక అంశాలతో ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి ఈ వారం కొత్తపలుకులో విశదీకరించడం చూశాం.అయితే వేమూరి కొత్త పలుకు సారం మాత్రం ఒక్కటే. తెలంగాణ కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డికి ప్రత్యామ్నాయం లేదని అటు అధిష్టానం ఇటు జనం తెలుసుకోవాలని. ఎం తో చరిత్ర ఉన్న ఓ జాతీయ పార్టీకి ఇంత దౌర్భాగ్యం ఉన్నదని అంతా నమ్మాలి. ఎందుకంటే వేమూరి చెప్పారంటే నమ్మి తీరాల్సిందే.ఈ నమ్మకాన్ని కల్గించి మంత్రి కొండా సురేఖ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సీనియర్ నేత చిన్నారెడ్డి వంటివారిపైన అధిష్టానం వేటు వేయాలన్నది వేమూరి సలహా.కాంగ్రెస్ పార్టీకి రేవంత్ తప్ప ప్రత్యామ్నాయం లేదు కావున రేవంత్‌కు పూర్తి స్వేచ్ఛ ఇస్తే ఆయన మరింత బలవంతుడయి కాం గ్రెస్ పార్టీని ఉద్ధరిస్తారని కొత్తపలుకులో రాధా కృష్ణ పలికారు.అసలు సమస్యను రేకెత్తించింది రేవంతే కదా? పరకాల సభకు పోయి అక్కడ మళ్ళీ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిస్తారా? లేక మళ్ళీ సిట్టింగు శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డినే గెలిపించాలని అంటారా? రేవూరి ప్రకాశ్ రెడ్డి విశ్రాంత దశలో ఉన్న నేత.ఆయన గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కించుకోవడం,గెలుపొందడం అదృష్టమే.పరకాల కొండా మురళి దంపతులకు బలమైన కేంద్రం.ఈ నియోజకవర్గం నుంచి కొండా దంపతులు తమ వారసురాలిని బరిలో దించాలని ఎప్పటినుంచే ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు బీఆర్ఎస్‌లో నుంచి ఆమె బయటకు రావడానికి ఇదే సీటు కారణం.ఇక్కడ తమ కుమార్తె సుష్మితకు టికెట్ అడిగితే నిరా కరించినందుకే ఆమె కారు దిగి చేయిపట్టుకున్నారని అంటారు.ఎప్పుడో వచ్చే ఎన్నికల కోసం ఇప్పుడే అభ్యర్థులను ప్రకటించడం రేవంత్ అవివేక రాజకీయం కాక మరేంటో వేమూరి చెప్పాలి. పార్టీ అధిష్టాన అనుమతి లేకుండా ముందుగానే అభ్యర్థులను ప్రకటించిన రేవంత్ మీదనే ముందుగా చర్యలు తీసుకోవాలి కదా? బలవంతమైన నాయకత్వం అంటే గట్టిగా అరవడం..ఎన్నికల్లో డబ్బులు సమకూర్చడం?ప్రత్యర్థి పార్టీ నేతలపైన బూతుల దండకాలు చదవడం వంటి అంశాల్లో ఆరితేరి ఉండాలి అని వేమూరి నమ్ముతున్నట్లుంది.ప్రభుత్వం ఏర్పడి మూడేండ్లు కావస్తున్నా ఇంతవరకు పూర్తి స్థాయి క్యాబినెట్ విస్తరించలేకపోయారు. ముఖ్యమైన విద్య,మున్సిపల్,హోంశాఖలకు మంత్రులే లేకపోవడం పాలనా లోపం కాక మరేంటో వేమూరి చెప్పాల.అదేవిధంగా కార్పోరేషన్ పదవులు,నామినేటెడ్ పదవుల్లో ఎప్పటినుంచో కాంగ్రెస్‌నే నమ్ముకున్న కార్యకర్తలు,నేతలకు అన్యాయమే జరిగింది. ప్రభుత్వానికి సరిపడా బలం ఉన్నా పక్క పార్టీ ఎమ్మెల్యేలను గోడ దూకించి పార్టీకి చెడ్డ పేరు తెచ్చిన ఘనత ఎవరిదో రాధాకృష్ణకు తెలియకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది.ఇలా చెప్పుకుంటూ పోతే రేవంత్ పాలనలో అనేక వైఫల్యాలు కన్పిస్తాయి.ఈ మాత్రం పాలన చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చాలామంది సమర్థులే ఉన్నారు.వారందరిని కాదని రేవంత్‌కు అరుదైన అవకాశం దొరికింది.ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారనే కదా విమర్శలు మొదలయ్యాయి. విమర్శించినవారినందరినీ పార్టీ నుంచి గెంటివేసుకుంటూపోతే ఇక మిగిలేది ఎవరు? ఇప్పుడు తమకు ఇష్టమైన,ఉపయోగపడే నాయకుడు కావున రేవంత్‌కి అమితమైన స్వేచ్ఛ ఇవ్వాలని వేమూరి అధిష్టానానికి సూచిస్తున్నారు.కొండా వంటి బీసీ మహిళని అవమానకరంగా పార్టీ నుంచి గెంటివేస్తే దాని ప్రభావం పార్టీ మీద పడదా? రేవూరి ప్రకాశ్ రెడ్డి, మేఘారెడ్డి, మందుల శామేల్ వంటి నేతల కోసం కొండా సురేఖ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,చిన్నారెడ్డి వంటి నేతలను వదులుకోవడం తెలివైన రాజకీయం కాదు.అందరినీ సమన్వం చేసుకోవాల్సింది పోయి తోటి మంత్రులమైదనే అనుకూల మీడియాల్లో కథనాలు వచ్చేలా చేయించడం వంటి దుందుడుకు రాజకీయాలకు పాల్పడటం రేవంత్ చేసుకున్న స్వీయ తప్పిదం. ఇలాంటి తప్పటడుగులు మూలంగానే రేవంత్‌ని అచ్చ కాంగ్రెస్ ప్రతినిధిగా చూడకుండా కేవలం పచ్చ కాంగ్రెస్ ప్రతినిధిగా మాత్రమే చూడటం అసలు సమస్యగా మారింది. పచ్చ కాంగ్రెస్ అంటే తెలుగుదేశం నుంచి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయ కులన్న మాట.అదేవిధంగా తెలంగాణలో తెలుగుదేశం మీద అభిమానం ఉన్నవారి కూటమి అన్న మాట.మరి ఇలాంటి చిన్న సమూహానికి నాయకుడిగా పరిమితం అవడం రేవంత్ స్వంత చేష్టలమూంగా మాత్రమే.ఇలా అన్ని తప్పటడుగులు రేవంత్ రెడ్డి వేస్తే దానికి కాంగ్రెస్ సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు,పార్టీ అదిష్టానాన్ని తప్పుపట్టడం వేమూరికే చెల్లింది. వేమూరికి పోయింది ఏమున్నది? తన మాట వినని వారినందరిని అవమానకరంగా పార్టీనుంచి గెంటివేయమని ఉచిత సలహా ఇస్తాడు.అలా చేస్తే మునిగేది కాంగ్రెస్ పార్టీనే.తనకు పోయేది ఏమున్నది. రేపొద్దున కేసీఆర్ అధికారంలోకి వస్తే అటు కలం తిప్పుతారు.అసలు వేమూరి ఇప్పుడు రేవంత్ కోసం మాత్రమే కాంగ్రెస్ మీద అభిమానం చూపెడుతున్నారు.రేపొద్దున రేవంత్ రెడ్డి సీఎంగా దిగిపోతే ఇదే కాంగ్రెస్ పార్టీని ప్రతిరోజూ కొత్తపలుకు పేరిట డ్యామేజీ చేయకమానరు.అంటే వేమూరి సలహాలు రేవంత్ మేలు కోసమో ..కాంగ్రెస్ పార్టీ బాగుకోసమో లేక తమ ప్రతినిధిగా భావిస్తున్న ఓ వర్గం ప్రయోజనం కోసమో తెలుసుకోలేనంత చిక్కుముడి ఏం కాదు.ఎందుకంటే వేమూరి రాతలను ఒక్కసారి గమనిస్తే సామాన్య పాఠకుడు కూడా ఆయన రాతలను తేలిగ్గా గుర్తించగలుగుతారు.అయితే వేమూరి సలహా ఇచ్చారనో లేక ఇంకెవరో చెప్పారనో ముఖ్యమంత్రి సీటు మారదు.మెజార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలు, మద్దతు లేకుండా కూడా సీఎంలు అయిన చరిత్ర కాంగ్రెస్ పార్టీలో ఉంది.ఇప్పుడు రేవంత్ పరిస్థితి కూడా అంతే. ఆయనకు మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతు, మంత్రుల సఖ్యత లేదు.అయినా ఆయనే పూర్తి కాలం ముఖ్యమంత్రిగా కొనసాగినా కొనసాగవచ్చు.అది అధిష్టానం ఇష్టం మేరకు కాలం నిర్ణయించబడుతుంది. ఒక్కసారి అధిష్టానం తలచుకుంటే రాత్రికి రాత్రే సీఎం సీటు ఉండొచ్చు.. ఊడొచ్చు.ఇప్పుడు రేవంత్ పక్కనున్న ముఖ్య మద్దతుదారులతోనే రేపు రేవంత్‌ని తిట్టించొచ్చు.అదే అధిష్టానం పవర్.అందుకే కాంగ్రెస్ రాజకీయం రేవంత్‌కి అర్థమయిందో లేదో కానీ చిన్న విషయాన్ని పెను సమస్యగా చిత్రీకరించుకోవడం తను కూర్చున్న సీటును తనే నరుకున్నట్లు అనుకోవచ్చు.ఇప్పుడు తనకు అధికారం ఉందని కొండా వంటి నేతలను పార్టీ నుంచి గెంటివేసి సంతృప్తి చెందొచ్చు. కానీ రేపొద్దున పార్టీకి జరిగే డ్యామేజ్‌తోపాటు అదుపుచేయలేనంతగా అసంతృప్తి జ్వాలలు అంటుకుంటే చేతులు పట్టుకోక తప్పదు. వేమూరి రాధాకృష్ణ కఠిన చర్యలు తీసుకోవాలని సలహాలు ఇస్తూనే ఉంటారు.ఇవే సలహాలు ఏపీలో చంద్రబాబుకు ఇవ్వరు.పార్టీలో ఎదురు తిరిగే వారిని,అనైతిక కార్యకలాపాలకు పాల్పడేవారిని తొలగించాలని చెప్పరు.ఇక్కడో రాత..అక్కడో రాత.అదే వేమూరి శైలి.అక్కడేమో సుదీర్ఘకాలం సీఎంగా ఉన్న దార్శనికుడు చంద్రబాబు అని ఆకాశానికెత్తుతారు.తెలంగాణలో మాత్రం నాలుగు నెలలు సీఎంగా ఉన్నా మంచిదే కఠినంగా వ్యవహరించాలని ఎదురు తిరిగిన వారిని వేటువేయాలని ఉచిత సలహా ఇస్తారు.ఇలాంటి సలహాలు,భజన మీడియాల సేవలో తరించబట్టే క్షేత్రస్థాయి పరిస్థితులను అర్థం చేసుకోలేక రేవంత్ చతికిలపడుతున్నారు.రేవంత్‌కు ఎవరైనా శత్రువులు ఉన్నారంటే ఇలాంటి మీడియాలతోనే.ముందుగా ఈ విషయాన్ని గమనించి తన లోపాలను ఖచ్చితంగా సరిచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.తోటి మంత్రులతో సఖ్యత పెంపొందించుకోవాలి. వారిలో విశ్వాసాన్ని కల్గించేలా తన చర్యలు ఉండాలి.ఎమ్మెల్యేలను భజనకు దూరంగా ఉంచి ప్రజాక్షేత్రంలో మమేకమయ్యేలా చర్యలు చేపట్టాలి.మంత్రుల మాటనే అధికారులు వింటల్లేరనే ప్రచారం ఉంది.వేటు వేయాల్సింది సాటి మంత్రులను కాదు..ముందుగా పాలనలో పట్టు సాధించాలి. అలసత్వం వహిస్తున్న అధికారులను సాగనంపాలి.ఈరోజు జరిగే పని ఈరోజే జరగాలి.అనవసర జాప్యం దేశానికి పట్టిన అతిపెద్ద జాడ్యం.ఈ జాడ్యం కాంగ్రెస్ పాలనలో పెరిగిందనే అనుమానాన్ని పోగొట్టాలి. పాలకులు,అధికారుల్లో పూర్తి జవాబుదారీతనం పెంపొంది అభివృద్ధి పరుగులు పెట్టేలా చర్యలు తీసుకోవాలే తప్ప ఎవరో తమని ప్రశ్నిస్తే దాన్ని పెద్ద రాద్ధాంతం చేసి సమస్యను తెగేదాకా లాగడం ఏం రాజకీయోమో రేవంత్‌కే తెలియాలి.అయినా మంత్రి కుమార్తె తనని ప్రశ్నిస్తే మంత్రినే తొలగిస్తే అది ఏ సామాజిక న్యాయం? కాంగ్రెస్ పార్టీ అంటేనే బీసీలు,ఎస్సీలు, ఎస్టీలు,మైనార్టీలు, పేదలు,మహిళలు.అలాంటి అభిప్రాయాన్ని చెరిపివేసుకోవాలని చూడటం హస్తం పార్టీకి ఖచ్చితంగా చేటుచేసే పరిణామమే.ఈ విషయాన్ని అర్థం చేసుకుని పార్టీ నేతలతో సమన్వయం చేసుకుని అందరినీ కలుపుకుని ముందుకు సాగాలే. అదే రేవంత్‌కి నిజమైన బలం.అంతే తప్ప వేమూరి కృత్రిమ రాతల బలం టానిక్ కానేకాదని రేవంత్ తెలుసుకోగలగాలి.

........................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**
**8074124190**

...............